TEL:T/TG/2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు — తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

పబ్లిషర్ : హైదరాబాద్ సంపుటి :01 సంచిక : 157 గురువారం 29-01-2025 పేజీలు :06 వేల : 05/-

# ఇంటింటి సమగ్ర సర్వే సక్సెస్....?

◆రెండు రోజుల్లో ముసాయిదా నివేదిక

◆ఫిబ్రవరి 2న కేబినేట్ సబ్ కమిటీకి తుది నివేదిక

◆దేశానికే ఆదర్శంగా నిలిచిన తెలంగాణ

◆అధికారులు, ఉద్యోగులను అభినందించిన ముఖ్యమంత్రి



**హైదరాబాద్ (మనవెలుగు) జనవరి 29:** రాష్ట్రంలో విజయవంతంగా పూర్తయిన సమగ్ర కుల గణన పై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో ఇటీవల చేపట్టిన సమగ్ర ఇంటింటి సర్వే దేశ వ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షించిందని ముఖ్యమంత్రి అన్నారు. జాతీయ స్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సర్వే పై ప్రశంసలు అందుతున్నాయని చెప్పారు. బుధవారం ఇంటిగ్రేటేడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్లో నిర్వహించిన సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్కమార్క, మంత్రులు దామోదర రాజనర్సింహ, ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు కే.కేశవరావు, మాజీ మంత్రి జానారెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, వివిధ విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సమగ్ర కుటుంబ సర్వే విజయవంతంగా నిర్వహించిన అధికారులు, ఉద్యోగులను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అభినందించారు. ఈ కుల గణన ప్రక్రియ సామాజిక సాధికారతతో పాటు, భవిష్యత్తులో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, బలహీన వర్గాలందరి అభ్యున్నతికి ఉపయోగపడుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ఈ కుల గణన సర్వేను చేపట్టి తమ చిత్తశుద్ధిని చాటుకుందని చెప్పారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన బీసీ డెడికేటేడ్ కమిషన్ కు ఈ గణాంకాలు ఉపయోగపడుతాయని అన్నారు. సర్వే డేటా ఎంట్రీ పూర్తయిందని, ఒకటి రెండు రోజుల్లో ముసాయిదా నివేదికను సమర్పిస్తామని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఫిబ్రవరి 2వ తేదీ లోగా కేబినెట్ సబ్ కమిటీ కి తుది నివేదికను అందజేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. నవంబర్ 6వ తేదీన రాష్ట్రంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే (సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సర్వే 2024) మొదలైంది. అన్ని జిల్లాల్లో డిసెంబర్ మొదటి వారంలో సర్వే పూర్తయింది. ప్రణాళిక విభాగం అధ్వర్యంలో చేపట్టిన ఈ ఇంటింటి సర్వే మహా యజ్ఞంలో ఎన్యుమరేటర్లు, సూపర్? వైజర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు దాదాపు లక్ష మందికిపైగా ఉద్యోగులు పాలుపంచుకున్నారు. రాష్ట్రంలోని దాదాపు 1.16 కోట్ల కుటుంబాలను సర్వేకు గుర్తించింది. ఎన్యుమరేటర్లను ఇంటింటికీ పంపించి వివరాలను సేకరించింది. దాదాపు 96 శాతానికి పైగా కుటుంబాల వివరాలను సర్వే బృందాలు విజయవంతంగా సేకరించాయి. వీటికి సంబంధించిన డేటా ఎంట్రీని పూర్తి చేశాయి. కొన్ని చోట్ల కుటుంబాలు సర్వేకు నిరాకరించటం, కొన్ని ఇండ్లకు తాళాలు ఉండటం, కొన్ని కుటుంబాలు అందుబాటులో లేకపోవటం తదితర కారణాలతో కొన్ని కుటుంబాలు సర్వేలో పాలుపంచుకోలేదని అధికారులు ఈ సందర్భంగా వివరించారు. రికార్డు వేగంతో కుల గణన అధికారం చేపట్టిన రెండు నెలల్లోనే ఫిబ్రవరి 4వ తేదీన సీఎం నేతృత్వంలో భేటీ అయిన రాష్ట్ర మంత్రివర్గం ఇంటింటి సర్వే ద్వారా కుల గణన చేసేందుకు నిర్ణయం తీసుకుంది.

ఫిబ్రవరి 16వ తేదీన ఈ సర్వే చేపట్టేందుకు అసెంబ్లీలో ప్రభుత్వం తీర్మానం చేసింది. సెప్టెంబర్ 12వ తేదీన ఇంటింటి సర్వే కుల గణన చేపట్టేందుకు అవసరమైన విధి విధానాలను ఖరారు చేసేందుకు ప్రభుత్వం కేబినేట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసింది. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సారధ్యంలో ఆరుగురు మంత్రులతో ఏర్పాటయిన సబ్ కమిటీ వివిధ దఫాలుగా సమావేశమైంది. అక్టోబర్ 9వ తేదీన మంత్రి వర్గ ఉపసంఘం ఇచ్చిన సిఫారసులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్చించారు. సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల గణన పేరిట సర్వే చేపట్టాలని, ప్రణాళిక విభాగాన్ని నోడల్ ఏజెన్సీగా నియమించారు. అక్టోబర్ 10వ తేదీన ప్రణాళిక విభాగం సర్వేకు సంబంధించిన పూర్తి విధి విధానాలతో జీవో నెం.18 జారీ చేసింది.

# సాగునీటి ప్రాజెక్టులపై 31న

## తెలంగాణ జాగృతి రౌండ్ టేబుల్ సమావేశం



**హైదరాబాద్ :** సాగునీటి ప్రాజెక్టుల విషయంలో కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అసత్య ప్రచారాలను పటాపంచలు చేయడానికి ఈనెల 31వ తేదీన సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఉదయం 11 గంటల నుంచి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలంగాణ జాగృతి సంస్థ ప్రకటించింది. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కీలకోపన్యాసం చేయనున్నారు. మేధావులు, తెలంగాణ ఉద్యమకారులు, సాగునీటి నిపుణులు, విశ్రాంత ఇంజనీర్లు రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరవుతారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులను పూర్తిగా నిర్లక్ష్యం చేయడమే కాకుండా గతంలో కేసీఆర్ గారు నిర్మించిన కీలక ప్రాజెక్టులపై దుష్ప్రచారం చేస్తున్నదని, కాబట్టి ప్రభుత్వానికి గట్టి సమాధానం చెప్పవలసిన అవసరం ఉందని తెలంగాణ జాగృతి అభిప్రాయపడింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రభుత్వం చేస్తున్న అసత్య ప్రచారాన్ని ఈ రౌండ్ టేబుల్ సమావేశం ద్వారా తిప్పికొడతామని స్పష్టం చేసింది. పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడానికి ప్రభుత్వం ఒక ప్రణాళికను ప్రజల ముందు పెట్టాలని డిమాండ్ చేసింది. ఈ అన్ని అంశాలపై రౌండ్ టేబుల్ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించి, ఆ మేరకు తీర్మానాలను ఆమోదిస్తామని తెలియజేసింది.కేసీఆర్ ప్రారంభించారనే అక్కసుతో ఉమ్మడి మహబూబ్ నగర్, రంగారెడ్డి జిల్లాలను సస్యశ్యామలం చేసే పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్టు పనులను కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశ పూర్వకంగా నిలిపివేసింది. సీతారామ ఎత్తిపోతలను ప్రచార ఆర్భాటం కోసం అధికారికంగా ప్రారంభించి ఆ తర్వాత ఆ ప్రాజెక్టు పనులను నిలిపివేసింది. ఈ ప్రాజెక్టు కింద ఆయకట్టుకు నీళ్లిచ్చే పనుల టెండర్ల విషయంలోనూ ఈ ప్రభుత్వానికి క్లారిటీ లేదు. కల్వకుర్తి, భీమా, నెట్టెంపాడు ఎత్తిపోతల్లోని పెండింగ్ పనులను చేపట్టడం లేదు. ఓవరాల్ గా కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇరిగేషన్ ప్రాజెక్టుల సమర్థ వినియోగం మీదనే స్పష్టత లేదు.. కృష్ణా. గోదావరి నదులపై చేపట్టిన ప్రాజెక్టులతో పాటు కృష్ణాలో న్యాయమైన నీటి వాటాల సాధన కోసం కొత్త ట్రిబ్యునల్ సాధించిన ఘనత కూడా కేసీఆర్ ప్రభుత్వానిదే.. దానిపై కాంగ్రెస్ పనిగట్టుకొని అసత్య ప్రచారం చేస్తోంది.. ఈ అన్ని అంశాలను ప్రజలకు తేటతెల్లం చేసేలా రౌండ్ టేబులఖ సమావేశంలో సమగ్రంగా చర్చించాలని నిర్ణయించింది.


# అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజల్లో అవగాహన కల్పించండి

## - మంత్రి పొంగులేటి ఆదేశాలు



**హైదరాబాద్ (మన వెలుగు) జనవరి 29:** రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజల్లో అవగాహన కోసం, తద్వారా లబ్ధిపొందడం కోసం విస్తృత ప్రచారం నిర్వహించాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ మరియు సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. సమాచార పౌర సంబంధాల ఎంప్లాయిస్ అసోసియేషన్ రూపొందించిన 2025 సంవత్సర నూతన క్యాలెండరును మంత్రి హైదరాబాద్ లోని తన క్యాంపు కార్యాలయంలో బుధవారం ఆవిష్కరణ చేశారు. ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను గ్రామ గ్రామాన ప్రజలకు విస్తృత ప్రచారం కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో అడిషనల్ డైరెక్టర్, డి .యస్. జగన్, డిప్యూటీ డైరెక్టర్ మధుసూదన్, అసిస్టెంట్ డైరెక్టర్ లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు.

# ఢిల్లీ శాసనసభ ఎన్నికల మేనిఫెస్టోను విడుదల కాంగ్రెస్ పార్టీ




**న్యూఢిల్లీ జనవరి 29 :** ఢిల్లీ శాసనసభ ఎన్నికలకు కొన్ని రోజులకు ముందు కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోను బుధవారం విడుదల చేసింది. రాజధానిలో అధికారంలోకి వచ్చినట్లయితే, కుల గణన నిర్వహిస్తామని, పూర్వాంచలీలకు ఒక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేస్తామన కాంగ్రెస్ వాగ్దానం చేసింది. 2013లో ఆప్ చేతిలో అధికార చ్యుతి పొందిన కాంగ్రెస్ మహిళలకు నెలకు రూ. 2500 గ్రాంట్ ఇస్తామని, 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తామని, రూ. 500 ధరకు ఎల్‌పిజి సిలిండర్లు సమకూరుస్తామని కూడా వాగ్దానం చేసింది. పార్టీ గ్యారంటీల్లో రూ. 25 లక్షల వరకు ఉచిత ఆరోగ్య బీమా సదుపాయం, ఉచిత రేషన్ కిట్లు పంపిణీ కూడా ఉన్నాయి.మేనిఫెస్టోను 22 ప్రధాన దృష్టి రంగాలుగా విభజించడమైంది. ఢిల్లీ కాంగ్రెస్ అధ్యక్షుడు దేవేందర్ యాదవ్ మేనిఫెస్టోను విడుదల చేశారు. కాంగ్రెస్ కమ్యూనికేషన్ల ఇన్‌చార్జి జైరామ్ రమేష్ ఆయన వెంట ఉన్నారు. విద్యాధిక నిరుద్యోగ యువతకు ఒక సంవత్సరానికి నెలకు రూ. 8500 ఆర్థిక సహాయాన్ని కూడా మేనిఫెస్టో వాగ్దానం చేస్తోంది. రూ. 5 ధరకు భోజనం సరఫరా చేసే 100 ఇందిరా క్యాంటీన్లను నగర వ్యాప్తంగా ఏర్పాటు చేస్తామని కూడా పార్టీ ప్రతిపాదించింది. కాలుష్యం విషయంలో బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వాన్ని, ఆప్ నాయకత్వంలోని ఢిల్లీ ప్రభుత్వాన్ని జైరామ్ రమేష్ తూర్పారబట్టారు. సంక్షోభం పరిష్కారంలో అవి విఫలమయ్యాయని రమేష్ ఆరోపించారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు ఫిబ్రవరి 5న జరగనున్నాయి. ఫలితాలను 8న ప్రకటిస్తారు.

# రైతు భరోసా అర్హులందరికీ అందించకపోవడం దారుణం

## - ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి బండి సంజయ్



**హైదరాబాద్ జనవరి 29 :** రాష్ట్రంలో రైతు భరోసా, ఆత్మీయ భరోసా, ఇళ్లు, రేషన్ కార్డులను అర్హులందరికీ అందించకపోవడం దారుణమని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన 70లక్షల మంది రైతులుంటే.. ఇప్పటివరకు 65 లక్షల మంది రైతుల ఖాతాల్లో డబ్బు జమ చేయలేదని చెప్పారు. 10 లక్షల మంది వ్యవసాయ కూలీలుంటే నేటికీ 9 లక్షల 80 వేల మంది రైతుల ఖాతాల్లో డబ్బులు ఎందుకు వేయడంలేదని ప్రశ్నించారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సంజయ్ లేఖ రాశారు.“40 లక్షల కొత్త రేషన్ కార్డులిస్తామని 42,267 మందిని మాత్రమే గుర్తించడం హాస్యాస్పదంగా ఉంది. రాష్ట్రవ్యాప్తంగా 30 లక్షల కుటుంబాలు అర్హులైనప్పటికీ, నేటికీ ఒక్కరంటే ఒక్కరికి కూడా ఇంటిని నిర్మించకపోవడం సిగ్గు చేటు. ఇళ్ల నిర్మాణం కోసం రాష్ట్ర బడ్జెట్‌లో రూ.7 వేల కోట్లకుపైగా కేటాయింపులు చేసినా.. నయాపైసా ఖర్చు చేయకపోవడం దారుణం. ముఖ్యమంత్రే ఇచ్చిన హామీలనే అమలు చేయలేకపోతే.. మీ నేతృత్వంలో పనిచేసే అధికారులు ఏ విధంగా జవాబుదారీతనంతో పనిచేయగలరు?. ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో రాష్ట్ర సర్కార్ విఫలమైంది. ఇకనైనా అర్హులకు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇళ్లను అందించాలి” అని లేఖలో బండి సంజయ్ డిమాండ్ చేశారు.

# జూన్ లోగా అన్ని నామినేటెడ్ పదవులు భర్తీ

## - ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

2లో

# తప్పుడు వార్తలు రాస్తే జర్నలిస్టులను రైలు పట్టాలపై పడుకోబెడుతా

## - గుంతకల్లు ఎంఎల్ఎ గుమ్మనూరు జయరామ్

2లో

TEL:T/TG/2024/0814
మన వెలుగు
ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక
MANA VELUGU TELUGU DAILY



## జూన్ లోగా అన్ని నామినేటెడ్ పదవులు భర్తీ

### - ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



**అమరావతి జనవరి 29** : జూన్ లోగా అన్ని నామినేటెడ్ పదవులు భర్తీ చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. పార్టీని నమ్ముకున్న వారికే పదవులు దక్కేలా చూసే బాధ్యత ఎమ్మెల్యేలదేనని సిఎం సూచించారు. మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు, పార్టీ ఇన్ చార్జులతో టిడిపి అధినేత, సిఎం చంద్రబాబు నాయుడు టెలీ కాన్ఫరెన్స్ లో మాట్లాడారు. త్వరలో 214 మార్కెట్ కమిటీలు, 1100 ట్రస్ట్ బోర్డులకు నియామకాలు ఉంటాయని తెలియజేశారు. కష్టపడిన నేతలు, కార్యకర్తలకు న్యాయం చేసేలా నామినేటెడ్ పదవులు ఇస్తామని స్పష్టం చేశారు. 2029 లో మళ్లీ గెలిచేలా ప్రతి ఒక్కరి పనితీరు ఉండాలని కోరారు. ఎన్నికల హామీల్లో ఇచ్చిన పథకాలన్నీ అమలు చేస్తామని పేర్కొన్నారు. సభ్యత్వ నమోదులో బాగా పనిచేసిన వారికే పదవులు ఇస్తామని చంద్రబాబు చెప్పారు.

## హైదరాబాద్ శివారుల్లో కొత్తగా రెండు ఐటీ పార్కులు

### - రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖా మంత్రి శ్రీధర్ బాబు



**హైదరాబాద్ జనవరి 29** : హైదరాబాద్ శివారుల్లో కొత్తగా రెండు ఐటీ పార్కులను ఏ ర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్న ట్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. హైదరాబాద్ లో రూ. 100 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చి న డ్యూ' సాఫ్ట్ వేర్ కంపెనీ ప్రతినిధులతో సచివాలయంలో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఐటీ రంగంలో హైదరాబాద్ వేగం గా అభివృద్ధి చెందుతుంది. ప్రముఖ కంపెనీలు ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొస్తున్నాయని, అందుకే హైటెక్ సిటీ తరహాలోనే కొత్తగా మరో రెండు ఐటీ పార్కులను ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. వీటిని ఎంత విస్తీర్ణంలో ఏర్పాటు చేయాలి, నగర శివారుల్లో ఏయే ప్రాంతాల్లో ఇందుకు అనుకూలంగా ఉన్నాయో సంబంధిత యంత్రాంగం అధ్యయనం చేస్తుందని వివరించారు. ఐటీ పార్కుల్లో పనిచేసే ఉద్యోగులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తామని, రవాణా సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు.ఎక్కడి నుంచైనా ఈ పార్కులకు చేరుకునేలా ఏర్పాట్లు చేస్తామని, ఈ పార్కుల్లో కొత్తగా పెట్టుబడులు పెట్టేందుకు ముందుకువచ్చే సాఫ్ట్ వేర్ కంపెనీలకు అవకాశం కల్పిస్తామని చెప్పారు. పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చే పరిశ్రమలకు భూకేటాయింపులపై ఇప్పటీ వరకు ప్రత్యేక పాలసీ అంటూ ఏదీ లేదని, దీని వల్ల పారిశ్రామికవేత్తలు ఇబ్బంది పడుతున్నారని, అందుకే ప్రత్యేక పాలసీని రూపొందించాలని నిర్ణయించామన్నారు. పెట్టుబడి, కల్పించే ఉద్యోగాల సంఖ్య ఆధారంగా భూమిని కేటాయిస్తామని, హైదరాబాద్ లో రూ.100 కోట్లు పెట్టుబడి పెట్టేందుకు ముందుకువచ్చిన డ్యూ సాఫ్ట్ వేర్ కంపెనీని సంతోషంగా ఆహ్వానిస్తున్నామన్నారు. ప్రభుత్వం తరఫున అన్ని రకాలుగా సహకరిస్తామని, రాబోయే అయిదేళ్లలో ఈ సంస్థ 900 మందికి ఉపాధి అవకాశాలను కల్పిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, టీజీఐఐసీ ఎండీ డా. విష్ణువర్ధన్ రెడ్డి, టీజీఐఐసీ సీఈవో మధుసూదన్, డ్యూ వెంచర్స్ ప్రెసిడెంట్ సురేష్, పాలకుర్తి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి ఝాన్సీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.అలెరియా ఏఐ తో పన్నుల రాబడి పెరుగుదల : రాష్ట్ర ప్రభుత్వ పన్నుల వసూలు, ఇతర రాబడి మార్గాల్లో ఆదాయం నష్టపోకుండా చూసే 'అలెరియా ఏఐ' టెక్నాలజీ పనితీరు ఆసక్తికరంగా ఉందని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఆ సంస్థ ప్రతినిధులు మంగళవారం సచివాలయంలోని తన కార్యాలయంలో ఇచ్చిన ప్రెజెంటేషన్ ను ఆయన తిలకించారు. ఆఫ్‌లైన్ లో పనిచేసే ఈ టూల్ ను ప్రభుత్వ విభాగాలకు సంధానిస్తే రాబడిలో నష్టపోతున్న 30 శాతాన్ని తిరిగి పొందవచ్చని సంస్థ ప్రతినిధులు ఆయనకు వివరించారు. వివిధ పథకాల్లో లబ్దిదారుల ఎంపికలో అర్హులు మాత్రమే ప్రయోజనం పొందేలా అలెరియా ఏఐ సహాయ పడుతుందని వారు వెల్లడించారు. ఫ్రాన్స్, యుఏఇ దేశాల్లో ప్రధాన కార్యాలయాలు ఉన్న ఈ టెక్నాలజీ సంస్థ పరిజ్ఞానాన్ని దేశంలో మార్కెట్ చేసేందుకు ఐబీటీ ఇన్నోవేషన్స్, ఇన్నోలాజిక్ టెక్నాలజీస్ అనుమతి పొందాయన్నారు. మంత్రి శ్రీధర్ బాబును కలిసిన వారిలో ఐబీటీ సిఇఓ మన్సూర్ అలీ ఖాన్, అలెరియా సిఇఓ ఎరిక్ లియాండ్రీ, ఇన్నోలాజిక్ సిఇఓ శివ దొండపాటి తదితరులు ఉన్నారు.

## అధిక సుంకాలు విధిస్తా...చైనా, భారత్, బ్రెజిల్‌కు ట్రంప్ బెదిరింపు



వాషింగ్టన్ : అమెరికా ప్రయోజనాలకు హానికలిగించే దేశాలపై అధిక సుంకాలు విధిస్తానని అధ్యక్షుడు ట్రంప్ బెదిరించారు. "అమెరికాకు హానికరంగా పరిణమించిన బయటి దేశాలపైన, వ్యక్తులపైన అధిక సుంకాలు విధిస్తాం. భారత్, చైనా, బ్రెజిల్ దేశాలు అధిక సుంకాలు కలిగి ఉన్నాయి." అని ట్రంప్ వ్యాఖ్యానించారు. రెండోసారి అధ్యక్షుడుగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత మొదటిసారిగా సోమవారం ప్రతినిధుల సభలో ట్రంప్ మాట్లాడారు. "వారేం చేస్తున్నారో చూడండి. చైనా, భారత్, బ్రెజిల్ ఇంకా చాలా దేశాలు అధికంగా సుంకాలు విధిస్తున్నాయి. కాబట్టి మనం అలా జరగడాన్ని ఇక ఎంత మాత్రమూ అనుమతించరాదు. అమెరికాను ప్రథమ స్థానంలో మనం నిలపాల్సి వుంది. మన ఖజానాలోకి డబ్బు వచ్చి పడే వ్యవస్థను మనం నెలకొల్పాలి. మరోసారి అమెరికా సుసంపన్నమైన దేశంగా నిలవాలి. అతి త్వరలోనే అది జరుగుతుంది." అని ట్రంప్ చెప్పారు. అమెరికాను మరింత సంపన్నమైన, శక్తివంతమైన దేశంగా తీర్చిదిద్దాలని, అటువంటి వ్యవస్థకు అమెరికా మళ్లీ మళ్లాలని అన్నారు. "విదేశాలను సుసంపన్నం చేసేందుకు మన పౌరులపై పన్నులు విధించే బదులు మన ప్రజలను సుసంపన్నులు చేసేందుకు విదేశాలపై పన్నులు విధించాలి." అని ట్రంప్ పేర్కొన్నారు. "అమెరికా మొదటి ఆర్థిక నమూనా ప్రకారం, ఇతర దేశాలపై విధించే సుంకాలు పెరగాలి. అమెరికన్ కార్మికులపై, వ్యాపారాలపై విధించే పన్నులు తగ్గాలి. పెద్ద సంఖ్యలో ఉద్యోగాలు, ఫ్యాక్టరీలు స్వదేశానికి రావాలి." అని ట్రంప్ పేర్కొన్నారు. బ్రిక్స్ దేశాలపై వంద శాతమూ టారిఫ్‌లు విధించాలని ట్రంప్ గతంలో వ్యాఖ్యానించారు. టారిఫ్‌లను నివారించాలని భావించినట్లైతే అమెరికాకు వచ్చి తయారీ యూనిట్లు పెట్టాల్సిందిగా ట్రంప్ కంపెనీలను కోరారు. "పన్నులు లేదా టారిఫ్‌లు చెల్లించరాదని మీరు భావించినట్లైతే, అమెరికాలో మీరు ప్లాంట్ పెట్టుకోవాల్సి వుంటుంది. అది కూడా రికార్డు స్థాయిలో జరగాలి. ఇంతవరకు ఎవరూ ఊహించని రీతిలో చాలా తక్కువ వ్యవధిలోనే ఎక్కువ ఫ్యాక్టరీలు పెట్టబోతున్నాం. ఎందుకంటే వారికి ఎలాంటి టారిఫ్‌లు లేకపోగా ప్రోత్సాహకాలు వుంటాయి." అని ట్రంప్ పేర్కొన్నారు. ఫార్మాస్యూటికల్స్, సెమీ కండక్టర్లు, ఉక్కు వంటి రంగాల్లో కంపెనీలు పెట్టేందుకు అమెరికా మద్దతునిస్తుందన్నారు.

## అక్రమ వలసదారులపై ఏది సరైనదో' ప్రధాని మోడీ అదే చేస్తారు

వాషింగ్టన్ : అక్రమ వలసదారులపై 'ఏది సరైన పనో' ప్రధాని నరేంద్ర మోడీ అదే చేస్తారని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సూచించారు. ఈ విషయమై భారత్‌తో చర్చలు సాగుతున్నాయని ట్రంప్ తెలియజేశారు. ఫ్లోరిడా నుంచి జాయింట్ బేస్ ఆండ్రూస్‌కు తిరుగు ప్రయాణంలో ఎయిర్ ఫోర్స్ వన్‌లో విలేకరులతో మాట్లాడినప్పుడు ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ ఫిబ్రవరిలో వైట్ హౌస్‌ను సందర్శించే అవకాశం ఉందని కూడా ఆయన ప్రకటించారు. విడిగా ఉభయ అధినేతల మధ్య ఫోన్ కాల్ గురించిన ఒక నివేదికను వైట్ హౌస్ చదువుతూ, మోడీతో ట్రంప్ 'ఉత్పాదక' ఫోన్ కాల్ చేశారని, భారత్, యుఎస్ మధ్య 'న్యాయమైన' ద్వైపాక్షిక వాణిజ్య సంబంధాలు, ప్రగాఢ సహకారం దిశగా సాగాలని ట్రంప్ కోరారని తెలియజేసింది. సోమవారం ఫ్లోరిడా రిట్రీట్‌లో హౌస్ రిపబ్లికన్లతో అధ్యక్షుడు ట్రంప్ మాట్లాడుతూ, అమెరికాకు 'హాని కలిగించే' దేశాలపై యుఎస్ టారిఫ్‌లు విధించగలదని చెప్పారు. ఆయన ఈ సందర్భంగా అధిక టారిఫ్ దేశాలుగా చైనా, ఇండియా, బ్రెజిల్‌లను ప్రస్తావించారు. 'మనకు నిజంగా హాని కలిగిస్తున్నారని భావించే బాహ్య దేశాలు, బాహ్య వ్యక్తులపూ మనం టారిఫ్‌లు విధించబోతున్నాం. ఇతరులు ఏమి చేస్తున్నారో చూడండి. చైనా భారీగా టారిఫ్‌లు విధిస్తుంటుంది. భారత్, బ్రెజిల్, అనేక ఇతర దేశాలు కూడా. కనుక మనం అమెరికా ఫస్ట్ అనే విధానాన్ని పాటించబోతున్నందున దానిని ఇక ఎంత మాత్రం జరగనివ్వం' అని ఆయన చెప్పారు. ఇది ఇలా ఉండగా, తమ ఫోన్ కాల్‌తో ఉభయ అధినేతలు మోడీ యుఎస్ పర్యటన ప్లాన్ల గురించి కూడా చర్చించారని వైట్ హౌస్ ఆ నివేదికలో తెలియజేసింది. ఎయిర్ ఫోర్స్ వన్‌లో విలేకరులతో మాట్లాడినప్పుడు 'అక్రమ వలసదారులను తిరిగి తీసుకోవడానికి ఆయన (మోడీ) అంగీకరించారా' అని ట్రంప్‌ను ప్రశ్నించారు. 'ఆయన (మోడీ) ఏది సరైనదో అదే చేస్తారు. మేము చర్చించుకుంటున్నాం' అని ట్రంప్ తెలిపారు.


## తప్పుడు వార్తలు రాస్తే జర్నలిస్టులను రైలు పట్టాలపై పడుకోబెడుతా

### - గుంతకల్లు ఎంఎల్ఎ గుమ్మనూరు జయరామ్

**అమరావతి జనవరి 29** : తన గురించి ఎదైనా అడగాలంటే తన ఎదుటే అడిగాలని జర్నలిస్టులకు మాజీ మంత్రి, గుంతకల్లు ఎంఎల్ఎ గుమ్మనూరు జయరామ్ తెలిపారు. తాను వెళ్లాక తనపై తప్పుడు వార్తలు రాస్తే ఊరుకోనని హెచ్చరించారు. తప్పు చేస్తే తనపై వార్తాలు రాయొచ్చని, ఆధారాలు లేకుండా రాస్తే తాటా తీస్తానని బెదిరింపులకు దిగారు. తన తమ్ముడిపై వార్తలు రాస్తే రైలు పట్టాలపై పడుకోబెడుతామని బెదిరింపులకు దిగారు. మీడియా అంటే తనకు లెక్కలేదని, అన్ని విధాలుగా చేసి వచ్చానని, రాస్కోండి అని, తాను తప్పు చేయనని స్పష్టం చేశారు. దీనికి సంబంధించిన వీడియో సామాజిక మాద్యమాల్లో వైరల్‌గా మారింది.

## తెలంగాణ ఉద్యమంలో గద్దర్ పాత్ర మరువలేనిది

### - గద్దర్‌పై బిజెపి ఎంపి బండి సంజయ విమర్శలు కరెక్ట్ కాదు
### - మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



**హైదరాబాద్ జనవరి 29** : తెలంగాణ ఉద్యమంలో గద్దర్ పాత్ర మరువలేనిదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. గద్దర్‌పై బిజెపి ఎంపి బండి సంజయ విమర్శలను కోమటిరెడ్డి తప్పుబట్టారు. ఊరువాడా తిరిగి తెలంగాణ కోసం ఆయన పోరాడారని గుర్తు చేశారు. గద్దర్‌పై బండి విమర్శలు కరెక్ట్ కాదు అని దుయ్యబట్టారు. బుధవారం కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ఉద్యమంలో గద్దర్ ఉన్నాడా? బండి సంజయ్ ఉన్నాడా? అని అడిగారు. ఊరూరు తిరిగి పాటలు పాడి ప్రజలను చైతన్యపరిచిన వ్యక్తి గద్దర్ అని కొనియాడారు. ఆయన చనిపోతే ప్రధాని మోడీ కూడా నివాళు లర్పించారని, కేంద్రమంత్రి హోదాలో బండి సంజయ్ అలాంటి వ్యాఖ్యలు చేయకూడదన్నారు.సామాన్యుల నుంచి అర్జీలు తీసుకుంటున్నామని, ప్రజలతో మంత్రుల ముఖాముఖి మంచి కార్యక్రమం అని ప్రశంసించారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటున్నామన్నారు. నల్లగొండలో బిఆర్ఎస్ మీటింగ్‌కు ప్రజల నుంచి ఎటువంటి స్పందన లేకపోవడంతో అట్టర్ ప్లాప్ అయిందని విమర్శలు గుప్పించారు. పదేళ్ల పాలనలో బిఆర్ఎస్ నల్లగొండను పట్టించుకోలేదని దుయ్యబట్టారు. నల్లగొండ ప్రాజెక్టులను బిఆర్ఎస్ పడావు పెట్టిందని, 70 శాతం పనులు పూర్తయినా ఎస్ఎల్‌బిసిని బిఆర్ఎస్ ఎ ం ద ౕ ు క ౕ ు పట్టించుకోలేదన్నారు.300 ఎకరాల్లో నల్లగొండలో మహాత్మాగాంధీ వర్సిటీ ఏర్పాటు చేయించామని, కేవలం ఎన్నికల కోసమే నల్లగొండలో ఐటి టవర్ ఓపెన్ చేశారని ధ్వజమెత్తారు. 300 ఎకరాల్లో నల్లగొండలో మహాత్మాగాంధీ వర్సిటీ ఏర్పాటు చేయించామని, తెలంగాణ కోసం మంత్రి పదవిని వదిలిపెట్టి పోరాటం చేశానని, ఫ్లోరైడ్ నిర్మూలన కోసమే నిరాహార దీక్షలు చేశామన్నారు. అమెరికా నుంచి డైరెక్ట్‌గా వచ్చి కెటిఆర్ ఎంఎల్ఎ అయ్యారని, కెటిఆర్, హరీష్ రావు తన కాలి గోటికి సరిపోరని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ధ్వజమెత్తారు. కెసిఆర్ కొడుకుగా, అల్లుడిగా మీరు రాజకీయాల్లోకి వచ్చారని చురకలంటించారు.

## ఇస్రో వందో ప్రయోగం విజయవంతం


**శ్రీహరి కోట జనవరి 29 :** ఇస్రో వందో ప్రయోగం విజయవంతమైంది. శ్రీహరి కోటలోని షార్ నుంచి జీఎస్ఎల్వీ రాకెట్-15 నింగిలోకి దూసుకెళ్లింది. ఈ రాకెట్ ఎన్‌వీఎస్-02 ఉపగ్రహాన్ని రోదసిలోకి తీసుకెళ్లింది.భారత నావిగేషన్ వ్యవస్థ నావిక్ సిరీస్‌లోని ఈ రెండో ఉపగ్రహం కచ్చితమైన పొజిషన్, వేగం, టైమింగ్‌తో భారత ఉపఖండం అవతల 1500 కి.మీ పరిధి వరకు యూజర్లకు కచ్చితమైన గమన సూచనలు(నావిగేషన్, ముఖ్యంగా నౌకాయానం) అందిస్తుంది. 50.9 మీటర్ల పొడవైన రాకెట్ జీఎస్ఎల్వీ-ఎఫ్12 మిషన్‌లో ఎన్‌వీఎస్-01 ఉపగ్రహాన్ని గతేడాది మే 29 విజయవంతంగా అంతరిక్షంలోకి ప్రవేశపెట్టింది. నేడు నింగిలోకి దూసుకెళ్లిన 2,250 కిలోల బరువైన ఎన్‌వీఎస్-02 శాటిలైట్‌ను యూఆర్ శాటిలైట్ కేంద్రంలో రూపొందించి అభివృద్ధి పరిచారు. ఇందులో రేజింగ్ పేలోడ్‌కు అదనంగా ఎల్1, ఎల్5 నావిగేషన్ పేలోడ్లు ఉన్నాయి. ఈ ఉపగ్రహం అందించే నావిగేషన్ సమాచారాన్ని గగనతల, భూతల, జల మార్గాల్లో ఉపయోగించుకోవచ్చు. విమానాల నిర్వహణకు, మొబైల్స్‌లో స్థాన ఆధారిత సేవలకు, ఉపగ్రహాల కక్ష్య నిర్ధారణకు, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ ఆధారిత అప్లికేషన్లకు, ఈ ఉపగ్రహపు నావిగేషన్‌ను వాడుకోవచ్చని ఇస్రో తెలిపింది.

## నిరసనల నేపథ్యంలో సెర్బియా ప్రధాని రాజీనామా



**బెల్గ్రేడ్ :** సెర్బియా ప్రధాని మిలోస్ వుసెవిక్ మంగళవారం తన పదవికి రాజీనామా చేశారు. నవంబరులో నిర్మాణంలో వున్న కాంక్రీట్ స్లాబ్ కూలిపోయి 15మంది మరణించిన ఘటనపై వారాల తరబడి కొనసాగుతున్న నిరసనల నేపథ్యంలో ఈ రాజీనామా వెలువడింది. నొవిశాడ్ నగరంలో చోటు చేసుకున్న ఈ సంఘటనతో ప్రజల్లో తీవ్ర ఆగ్రహావేశాలు పెల్లుబికాయి. అవినీతికి వ్యతిరేకంగా పెద్దఎత్తున నిరసనలు చోటు చేసుకున్నాయి. అధ్యక్షుడు అలెగ్జాండర్ వుసిక్ నియంత పాలన పట్ల ప్రజల్లో అసమ్మతి, అసంతృప్తి మరింత పెరిగాయి. సెర్బియాలో ప్రజాస్వామిక స్వేచ్ఛను అణగదొక్కుతున్నారనే ఆరోపణలు వచ్చాయి. సెర్బియాలో ఉద్రిక్తతలు తగ్గించడమే తన రాజీనామా ఉద్దేశమని వుసెవిక్ పత్రికా సమావేశంలో ప్రకటించారు. ఉద్రిక్తతలు, ఆగ్రహావేశాలను తగ్గించుకుని, తిరిగి చర్చలకు రావాలన్నదే తన విజ్ఞప్తి అని ఆయన వ్యాఖ్యానించారు. ప్రధాని రాజీనామాతో పార్లమెంటరీ ఎన్నికలు త్వరగా జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. సెర్బియా పార్లమెంట్ ఈ రాజీనామాను ఆమోదించాల్సి వుంది. 30 రోజుల్లోగా కొత్త ప్రభుత్వాన్ని ఎంపిక చేయాల్సి వుంది లేదా మధ్యంతర ఎన్నికలకు పిలుపునివ్వాల్సి వుంటుంది. రాజధాని బెల్గ్రేడ్‌లో సోమవారం వేలాదిమంది యూనివర్శిటీ విద్యార్థులు 24గంటల పాటు రహదారుల దిగ్బంధనం నిర్వహించారు.

## ఏఐలో కొత్త సంచలనం.. చైనా 'డీప్‌సీక్'




**బీజింగ్:** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ)లో అగ్రరాజ్యం అమెరికాకు తిరుగులేదన్న తరుణంలో ఒక్కసారి తెరపైకి వచ్చిన డీప్‌సీక్ ఇప్పుడు సంచలనం కలిగిస్తోంది. చైనాకు చెందిన ఈ స్టార్టప్ సంస్థ ఇప్పుడు టాక్‌ఆఫ్ ది టౌన్‌గా మారడమే కాకుండా అమెరికా టెక్‌స్టాక్‌ను కుదిపేసింది. చైనా లోని హాంగ్జౌకు చెందిన ఏఐ రీసెర్చి సంస్థ డీప్‌సీక్ . దీన్ని 2023లో లియాంగ్ వెన్‌ఫెంగ్ ప్రారంభించారు. తాజాగా ఈ సంస్థ ఆర్1 పేరిట ఏఐ మోడల్‌ను ఆవిష్కరించింది. ఇది పూర్తిగా ఉచితం. పూర్తి అడ్వాన్స్ ఏఐ మోడల్‌ను ఇలా పూర్తిగా ఉచితంగా అందిస్తుండడం విశేషం. ఓపెన్ ఏఐ, క్లాడ్ సోనెట్ వంటి సంస్థలు ఇందుకోసం సబ్‌స్క్రిప్షన్ రూపంలో కొంత మొత్తాన్ని వసూలు చేస్తున్నాయి. లేటెస్ట్ ఏఐ మోడళ్ల తయారీ కోసం ఓపెన్‌ఏఐ , గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి సంస్థలు బిలియన్ల కొద్దీ డాలర్లు ఖర్చు చేస్తుండగా, డీప్‌సీక్ మాత్రం కేవలం 6 మిలియన్ డాలర్లతో లేటెస్ట్ ఏఐ మోడళ్లను రూపొందించడం గమనార్హం. దీంతో పోలిస్తే ఇతర కంపెనీలు దాదాపు 30 రెట్లు అధికంగా ఖర్చు చేస్తున్నాయి. దీన్ని వాడిన వారు ఇతర ఏఐ మోడళ్లతో పోల్చి చూస్తూ పనితీరు బాగుంటుందని సోషల్‌మీడియాలో పోస్ట్ చేయడంతో డీప్‌సీక్ ఒక్కసారి ప్రాచుర్యం లోకి వచ్చింది. సోషల్ మీడియా లోనే కాదు.. అటు యాపిల్ యాప్ స్టోర్ లోనూ డీప్‌సీక్ దూసుకెళ్తోంది. అమెరికా, బ్రిటన్, చైనాలో టాప్ ఫ్రీ అప్లికేషన్ జాబితాలో ఓపెన్ ఏఐని దాటేసింది. ఎన్విడియాతో పోలిస్తే తక్కువ అడ్వాన్స్ కలిగిన చిప్స్ తోనే తాము ఏఐ మోడల్స్‌ను రూపొందించామని కంపెనీ పేర్కొనడం గమనార్హం. దీంతో ఫ్రీ మార్కెట్ ట్రేడ్‌లో ఎన్విడియా షేరు 14 శాతం, మైక్రోసాఫ్ట్ 7 శాతం, మెటా 5 శాతం చొప్పున నష్టాల్లో పతనమయ్యాయి. ఏఐ స్ఫుత్నిక్ మూమెంట్‌గా అభివర్ణించే దీన్ని చాట్ .డీప్‌సీక్. కామ్ (%ఎష్ట్రఫ్. ుఎవవజూంవవవ.ుఎశీఎ%) వెబ్‌సైట్ లోకి వెళ్లి మెయిల్ ఐడీతో లాగిన్ అయ్యి ఈ ఏఐ చాట్ బాట్‌ను వినియోగించవచ్చు. వెంటనే డాల్ఫిన్ లోగోతో కూడిన చాట్‌పేజీ ఓపెన్ అవుతుంది. వెబ్‌పేజీ, యాప్, ఏపీఐ రూపంలో అందుబాటులో ఉంది. ఇంటర్‌ఫేస్ పరంగా అచ్చం చాట్‌జీపీటీని పోలి ఉంటుంది. తెలుగు లోనూ చాట్ చేయొచ్చు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



**కొడంగల్ (మన వెలుగు) జనవరి 29 :** దౌల్తాబాద్ మండల కేంద్రంలో లిముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తిరుపతి రెడ్డి మరియు మండల అధ్యక్షులు వెంకట్రావు మండల నాయకుల సహకారంతో అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహాయానిది నుండి మంజూరైన చెక్కులు తలారి లక్ష్మి రూ. 50.000, కోల సావిత్రమ్మ రూ. 67.500, కుర్మని సాయిలు రూ. 39.000,కోల వెంకటేష్ రూ. 50.000 వీరికి దౌల్తాబాద్ గ్రామంలో చెక్కుల పంపిణీ చేయడం జరిగింది ఆపదలో ఉన్నవారికి సీఎం సహాయానిది ఎంతగానో ఉపయోగపడుతుందని లబ్దిదారులు అన్నారు ఈ కార్యక్రమంలో కుర్మని దస్తప్ప, సిద్ధప్ప, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వల్గిరి మైపాల్, తలారి నర్సింములు, సూరారం సాయిలు, మాలే అంజి, తదితరులు పాల్గొన్నారు

## అనాధలైన ఇద్దరు పిల్లలకు 20వేల రూపాయలు అందజేత



**ముధోల్ (మన వెలుగు) జనవరి 29 :** ముధోల్ మండల్ అష్టా గ్రామానికి చెందిన అనాధలైన ఇద్దరూ పిల్లల విషయం కొందరి యువకుల ద్వారా తెలుసుకున్న మా అమ్మానాన్న ఫౌండేషన్ చైర్మన్ ఎం ఆంజనేయులు అట్టి విషయాన్ని సోషల్ మీడియాలో పెట్టడంతో స్పందించిన యశోద హాస్పిటల్ గుండె వైద్య నిపుణులు డాక్టర్ గోపి కృష్ణ ,ఆ పిల్లలకు సహాయం అందజేయమని 20,000 వేయిల రూపాయలు పంపడం జరిగింది అట్టి రూపాయలను బుధవారం ఆ పిల్లలను బ్యాంకుకు తీసుకెళ్లి బ్యాంకు అకౌంట్ ఓపెన్ చేయించి 20వేల రూపాయలు అకౌంట్ లో వేయడం జరిగింది అదేవిధంగా మండల కేంద్రమైన ముధోల్ కు తీసుకెళ్లి ఆపిల్లలను తీసుకెళ్ళి నూతన బట్టలను కొని ఇచ్చి కడుపునిండా అన్నం పెట్టి వారిని వారి ఇంటి వద్ద దింపడం జరిగింది. అదేవిధంగా త్వరలో వారిని స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో హైదరాబాదులో స్కూల్ హాస్టల్ వసతితో అన్ని సౌకర్యాలు ఉచితంగా ఉన్న వాటిలో చేర్పించడం జరుగుతుందని వారిని వారి భవిష్యత్తును ఉత్తమంగా తీర్చిదిద్దే విధంగా మేము సహాయం అందిస్తామని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో అక్కడి గ్రామ మాజీ సర్పంచ్ రమేష్ అశోక్ , కిర్గుల కె మాజీ సర్పంచ్ దేవేందర్ ,దిగంబర, విజయ్ , రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు

## బేరి రామచందర్ యాదవ్ లని ఘనంగా సన్మానించిన
## సర్పంచ్ల ఫోరం సంఘం వ్యవస్థాపకులు



**శేర్లింగంపల్లి (మన వెలుగు) జనవరి 29 :** వెంకటేశ్వర ఖాది బట్టల షాప్ ప్రొప్రైటర్ సర్పంచుల సంఘం వ్యవస్థాపకులు సౌధాని భూమన్న యాదవ్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లకిడికాపూల్ సెంటర్లో శ్రీ వెంకటేశ్వర కాది బట్టల షాపు ఓపెనింగ్ కి వచ్చిన ముఖ్య నాయకులు ఆల్ ఇండియా అఖిలభారత యాదవ మహాసభ జాతీయ కౌన్సిల్ మెంబర్ మహేంద్ర నాథ్ యాదవ్ తెలంగాణ రాష్ట్ర అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు చింతల రవీందర్ నాథ్ యాదవ్ తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ రాష్ట్ర సలహాదారి బేరి రామచంద్ర యాదవ్ లను మర్యాదపూర్వకంగా పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సన్మానించిన సర్పంచుల పంచాయితీ రాష్ట్ర అధ్యక్షులు సౌధాని భూమన్న యాదవ్ చేయడం జరిగింది అని అన్నారు తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకుల పెంపక వత్తిదారుల సంఘం రాష్ట్ర నాయకులు మంచాల రవీందర్ యాదవ్ బీసీ సంక్షేమ శాఖ యూత్ అధ్యక్షులు అందెల కుమార్ యాదవ్ వనపర్తి జిల్లా అధ్యక్షులు మధు యాదవ్ కరీంనగర్ జిల్లా అఖిలభారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు దసరాపు సత్యనారాయణ యాదవ్ కరీంనగర్ యాదవ సంఘం ఉపాధ్యక్షులు కాల్వ మల్లేశం యాదవ్ జిల్లా నాయకులు బాష వేణి మల్లేష్ యాదవ్ సాయన్న ఏ శంకర్ లక్ష్మణ్ నాయకులు పాల్గొన్నారు.

## భూమేష్ యోగక్షేమాలు తెలుసుకున్న ఎమ్మెల్యే



**ముధోల్ (మన వెలుగు) జనవరి 29 :** ముధోల్ మండలంలోని ఎడ్ బిడ్ గ్రామానికి చెందిన అయ్యారి భూమేష్ ఇటీవల అనారోగ్యంతో నిజామాబాద్ రుక్మిణి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న స్థానిక శాసన సభ్యుడు పవార్ రామారావు పటేల్, భూమేష్ యొక్క ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకుని, ఆయన్ను పరామర్శించారు. ఆయన యోగక్షేమాల గురించి సమాచారం తీసుకుని, భూమేష్ ఆరోగ్య ప్రయోజనాలు కోసం అవసరమైన సహాయాన్ని అందిస్తామని తెలిపారు.

## రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలి

**ముధోల్ (మనవెలుగు) జనవరి 29 :** జాతీయ రహదారి భద్రత మసోత్సవల సందర్భంగా బుధవారం నిర్మల్ జిల్లా ఎన్టీఆర్ మినీ స్టేడియం నుండి ఏర్పాటు చేసిన సడక్ సురక్ష యోజన అభియన్ ర్యాలీని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ డా,జి జానకి షర్మిలలు జెండా ఊపి ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రమాదాలు తగ్గించాలని వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని సూచించారు ప్రమాదాల నివారణకై ప్రజల విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు

## గోదావరి పుణ్య స్నానాలకు పోటెత్తిన భక్తులు



**బాసర (మన వెలుగు) జనవరి 29 :** మౌనీ అమావాస్య కావడంతో భక్తులు శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారు కొలువై ఉన్న బాసర క్షేత్రంలో పవిత్ర గోదావరి పుణ్య స్నానాలను ఆచరించారు. ఈ సందర్భంగా గోదావరి నదిలో జ్ఞాన దీపాలతో పూజలు నిర్వహించిన అనంతరం గోదావరి ఒడ్డున సూర్యేశ్వరా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.గోదావరి నది ఒడ్డున వెలసిన శివుణ్ణి భక్తి శ్రద్దలతో దర్శించుకున్నారు.తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాల నుండి భారీగా వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

## అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదు
### - మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామ్ నాథ్



**ముధోల్ (మన వెలుగు) జనవరి 29 :** ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ పై కొందరు బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న అసత్య ప్రచారాలు మానుకోవాలని మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామ్ నాథ్ అన్నారు. చేయని పనులకు తనను బలిచేయడం అసత్య ప్రచారాలు చేస్తూ ఒక ఎమ్మెల్యేపై సోషల్ మీడియా వేదికగా బీఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు పనిగట్టుకొని ప్రచారాలు చేస్తున్నారని ప్రజలపై అంత ప్రేమ ఉంటే పార్టీలను పక్కన పెట్టి ప్రజా శ్రేయస్సు కోసం పాటుపడాలని సూచించారు. ఇలాంటి దురాగతాలకు పాల్పడ్డవారిని వెంటనే గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు.ఇంకోసారి ఇలాంటి ప్రచారాలు చేస్తే సహించబోమని బీఆర్ఎస్ నాయకులను హెచ్చరించారు.

## 11వ రోజు బీసీ రాజ్యాధికారం కోసం బీసీ ఆజాద్ సైకిల్ యాత్ర



**కూకట్పల్లి (మన వెలుగు) జనవరి 29 :** పదకొండోవ రోజు బీసీ రాజ్యాధికారం కోసం బీసీ ఆజాద్ సైకిల్ యాత్ర తీన్మార్ మల్లన్న అధ్వర్యంలో జెండా ఊపి ప్రారంభించిన గాదె ఇన్నేయ్య వర్ధన్నపేట నుండి స్టేషన్ ఘనపూర్ హిందూ బీసీ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు పర్వత సతీష్ కుమార్ పటేల్ బిసి అజాద్ సైకిల్ యాత్ర కన్వీనర్ బత్తుల సిద్దేశ్వర పటేల్ అధ్యక్షతన కొనసాగుతుంది మార్గమధ్యంలో జాఫర్ గడ్ వద్ద బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ సోదరి సోదరులను ఫిబ్రవరి 2న జరిగే బీసీ రాజకీయ యుద్ధం సభకు హాజరు కావాలని పిలుపునిస్తూ 310కిలోమీటర్లు సాగిన సైకిల్ యాత్ర కార్యక్రమం లో చామర్తి కూమార్ అంబేద్కర్ ఆజాద్ సంఘం అధ్యక్షుడు కొంగర నరహరి ప్రచార కార్యదర్శి కుంటి విజయకుమార్ హిందూ బీసీ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు భత్తుల రామ్ నర్సయ్య పటేల్ బి ఆర్ పి ఎఫ్ అధ్యక్షుడు కొట్లా వాసుదేవ్ ఇంచార్జి తీన్మార్ మల్లన్న టీం మాదాం నరేష్ యాదవ్ కలకొట బాబుపిట్టల వెంకటేష్ ముదిరాజ్ విష్ణు వర్ధన్ రవి జహంగీర్ ముదిరాజ్ తోడెటి సుధాకర్ ముదిరాజ్ చెరిపెల్లి సునీల్ మాదిగ తీన్మార్ మల్లన్న టీం బరుపట్ల రవిబ్రందం కొయెడ రాజేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ లో త్యాగరాజ ఆరాధనా
## సంగీతోత్సవం (హెచ్ టి ఏ ఎం ఎఫ్) ప్రారంభం



**శేర్లింగంపల్లి (మన వెలుగు) జనవరి 29 :** జనవరి 29 నుండి ఫిబ్రవరి 2, 2025 వరకూ హైదరాబాద్ శిల్పారామంలో జరుగుతున్న 10వ హైదరాబాద్ త్యాగరాజ ఆరాధనా సంగీతోత్సవం (హైదరాబాద్ త్యాగరాజా ఆరాధన మ్యూజిక్ ఫెస్టివల్ %-% హెచ్ టి ఏ ఎం ఎఫ్ ) 2025, సంగీత చూఢామని విదూషి శ హరి ప్రియగారిచే జ్యోతి ప్రజ్వలన తో ప్రారంభమైంది. సంస్కృతి ఫౌండేషన్ వారు ప్రతి ఏటా ఐదు రోజుల పాటు నిర్వహించే ఈ సంగీతోత్సవంలో ప్రతి సాయంత్రం సంగీత కచేరీలు, ఫిబ్రవరి 1వ తేదీ ఉదయం విద్యార్థుల ప్రదర్శనలు ఉంటాయి. ఫిబ్రవరి 2వ తేదీ ఉదయం ఈ ఉత్సవపు ప్రధానాంశాలు %-% 800 మందికి పైగా కళాకారులచే పంచరత్న సేవబీ ఉంఛవృత్తిబీ ప్రసిద్ధ వాయులీన విద్వాంసులు, పద్మశ్రీ పురస్కారగ్రహీత,నాదసుధార్ణవ డా. అన్నవరపు రామస్వామి కి గురున న్మానం, హనుమత్సమేత సీతారామలక్ష్మణులు, త్యాగరాజ స్వామి వార్ల ఉత్సవమూర్తులకి అభిషేక సేవబీ ప్రసిద్ధ చిత్రకారులు కూచి చిత్రలేఖనం ఉంటాయి.సంగీత చూడామని విదూషి హరి ప్రియ కచేరి శ్రోతల హృదయాలను ఎంతగానో రంజింపచేస్తూ ఈ ఉత్సవాన్ని ఘనంగా ప్రారంభించారు. మొదటి ప్రధాన కచేరీని విద్వాన్ నిహాల్ అద్భుతంగా చేశారు. వారి శ్రావ్యమైన గాత్రం శ్రోతలని మంత్రముగ్ధులని చేసింది.ఆ తరువాత విద్వాన్ వైద్యనాథన్ బాలసుబ్రమణియ సుభగగాత్రం శ్రోతలకి శ్రవణానందాన్ని కలిగించింది. విద్వాన్ అనంతసౌరిరాజన్ వయొలిన్, విద్వాన్ డా. పరవస్తూర్ శ్రీనివాస గోపాలన్ మృదంగం, విద్వాన్ కృష్ణప్రకాశ్ కంజిర వాద్యసహకారాలతో ఈ కచేరీ సంగీతమయ సాయంత్రాన్ని మరింత గుబాళింపజేసింది. అనంతరం ముఖ్య ఆహ్వానితులు నేమాని పార్థసారథి, కె. వెంకట రామారావు (శ్రీపా లాజిలాజిస్టిక్ అధినేత) , కూచిపూడి సరళ కుమారి,సీతారామ శర్మ తదితరులు ముఖ్య ఆహ్వానితులుగా విచ్చేసి ఈనాటి కచేరీలలో పాల్గొన్న విద్వాంసులని సన్మానించారు. హైదరాబాద్ నగర సాంస్కృతిక రంగానికి తలమానికంగా ఇంత విస్తృత స్థాయికి ఎదిగిన ఈ సంగీతోత్సవాన్ని ఒక తపస్సులా నిర్వహిస్తున్న సంస్కృతి ఫౌండేషన్ వారిని అభినందించారు.

## వసంత పంచమి వేడుకల ఏర్పాట్లపై పర్యవేక్షణ
### - ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్



**బాసర (మన వెలుగు) జనవరి 29 :** బాసర ప్రసిద్ధ పుణ్యక్షేత్రంలో వసంత పంచమి ఉత్సవాలు జరగనున్న నేపథ్యంలో స్థానిక శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ ప్రత్యేక దృష్టి సారించారు. వసంత పంచమి సందర్భంగా అమ్మవారి జన్మదినానికి భారీ సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉందన్నారు.ఒక తెలంగాణ రాష్టం నుండే కాకుండా ఆంధ్రప్రదేశ్,మహారాష్ట్ర, కర్ణాటక మరియు వివిధ రాష్టాల నుండి భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున రెవెన్యూ, పోలీస్, పంచాయతీ సిబ్బంది సమన్వయంతో అన్ని ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని ఆలయ అధికారులకు, సిబ్బందికి కోరారు.ముఖ్యంగా గోదావరి నదిలో స్నానాలు ఆచరించే వారిలో కొంతమంది యువకులు ఈతలు కొట్టి సుడి గుండాలలో చిక్కుకునే ప్రమాదం ఉందని గజఈతగాళ్ళను ప్రత్యేక పర్యవేక్షణలో ఉంచాలని సూచించారు.

## ఆవు దూడ గుర్తుపై ఓటెసి చంద్రారెడ్డిని గెలిపించాలి



**కూకట్ పల్లి (మన వెలుగు ) జనవరి 29 :** కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ లో ఫిబ్రవరి 7న జరిగే ఎన్నికల్లో మాజీ అధ్యక్షులు ఊట్ల చంద్ర రెడ్డి మరో మారు అధ్యక్షుడిగా పోటీ చేస్తున్న ఆవు దూడ గుర్తుపై బస్తి వాసులు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బుధవారం చంద్ర రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నాలుగు పర్యాయాలు అధ్యక్షునిగా గెలుపొందిన తాను బస్తీకి ఎనలేని సేవలు అందించిన విషయాన్ని బస్తివాసులు గుర్తు పెట్టుకొని 07 న జరిగే ఎన్నికల్లో మరోమారు గెలిపిస్తే బస్తీని మరింత అభివృద్ధి చేస్తానని ఆయన పేర్కొన్నారు. బస్తీలో నీటి శోఖాన్ని సృష్టించేందుకు బస్తి అధ్యక్షునిగా పోటీలో ఉండి పులి గుర్తుతో బస్తి వాసులు అందర్నీ మింగేసే ప్రయత్నం చేస్తున్న ప్రత్యర్థిని బస్తివాసులు తరిమి కొట్టాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. బస్తి లో తిరిగే పులి అనే మృగాన్ని తరిమికొట్టి సాధు జంతువైన ఆవు దూడలను ఆదరించాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## పది పరీక్షలలో 100 శాతం ఉత్తర్ణత సాధించాలి



**ముధోల్ (మన వెలుగు) జనవరి 29 :** పదో తరగతి పరీక్ష ఫలితాలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దాలని జిల్లా విద్యాధికారి రామారావు ఉపాధ్యాయులను ఆదేశించారు బుధవారం నిర్మల్ మండలంలోని చిట్యాల ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు అనంతరం తరగతి గదులను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను శ్రద్ధగా వినాలని విద్యార్థులకు సూచించారు

## వృద్ధులకు ఆశ్రయం ఆత్మీయ నిలయం అమ్మానాన్న ఫౌండేషన్



**ముధోల్ (మన వెలుగు) జనవరి 29 :** నిరాశ్రయులైన వృద్ధులకు ఆత్మీయ నిలయం ఒక ఆశ్రయంగా నిలవనుందని అమ్మానాన్న ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ఆంజనేయులు అన్నారు. బుధవారం మండలంలోని అష్టా గ్రామంలో ఆత్మీయ నిలయం వృద్ధాశ్రమం గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ఫౌండేషన్ అద్వర్యం లో వృద్ధులను ఆదుకోవడమే లక్ష్యంగా నిర్మల్ జిల్లా పోచంపాడ్ గ్రామంలో వృద్ధాశ్రమం ఏర్పాటు చేశామన్నారు.నిరాదారణకు గురవుతున్న వృద్ధులు తమ ఆశ్రమంలో నిలయం పొందాలని సూచించారు. తమ ఆశ్రమంలో అన్ని రకాల వసతులు ఉచితంగా కల్పిస్తామని పేర్కొన్నారు. అణచివేతకు గురవుతున్న వృద్ధులు ఎవరైనా ఉంటే 9912267973 సమాచారం అందించినట్లైతే తమ ఆశ్రమంలో చేర్పించి ఆదుకుంటామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి గంగాధర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 30 న మెట్ పల్లిలో పర్యటించనున్న మాజీ ఎమ్మెల్యే మాజీద్



**మెట్ పల్లి టౌన్ (మన వెలుగు) జనవరి 29 :** ఈనెల 30న హైదరాబాద్ నాంపల్లి ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్ మెట్పల్లి పట్టణంలో పర్యటించనున్నారు ఎంఐఎం పార్టీ మెట్పల్లి పట్టణ అధ్యక్షుడు మొహమ్మద్ అఖిల్ ఒక ప్రకటనలో తెలిపారు.ప్రభుత్వ ఉర్దూ మీడియం పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు సాలారే మిల్లత్ ఆల్ ఇన్ వన్ గైడ్స్ ఉచితంగా పంపిణీ చేసే కార్యక్రమానికి ఏఐఎంఐఎం అధ్యక్షులు బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ గారి ఆదేశాల మేరకు హాజరవుతున్నట్టు తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి విజయవంతం చేయాలని పార్టీ కార్యకర్తలకు మరియు నాయకులను ఎంఐఎం టౌన్ ప్రెసిడెంట్ మొహమ్మద్ ఆఖిల్ కోరడమైనది.

## జెడ్పిహెచ్ఎస్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖ చేసిన సబ్ కలెక్టర్

**కొడంగల్ (మన వెలుగు) జనవరి 29 :** దౌల్తాబాద్ మండలకేంద్రలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సబ్ కలెక్టర్ ఉమ శంకర్ ప్రసాద్ ఆకస్మికంగా తానికి చేశారు. సందర్శనలో భాగంగా తరగతి గదులను, స్టార్ రూమ్ ను, పలు రికార్డులను పరిశీలించారు అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. నాణ్యమైన ఆహారం అందించాలని అక్కడ పనిచేసే నిర్వాహకులకు మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు.

# సీనియర్ సిటీజేన్స్ డిమాండ్లను పరిష్కరించాలి

### - రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్



**జగిత్యాల ప్రతినిధి (మన వెలుగు ) జనవరి 29 :** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సీనియర్ సిటీజేన్ల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ డిమాండ్ చేశారు.. తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కార్యాలయంలో సమావేశమైన అనంతరం రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షుడు పి.నర్సింహారావు పిలుపు మేరకు జిల్లా ,డివిజన్,మండల ప్రతినిధులు ప్రధాన పోస్టు ఆఫీసుకు సైకిల్లపై వెళ్లి తమ డిమాండ్లను పోస్టు కార్డులపై రాసి ప్రధాన మంత్రి మోదీకి,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలకు పోస్ట్ బాక్సులో పోస్టు కార్డులు వేశారు.ఈ సందర్భంగా హరి ఆశోక్ కుమార్ మాట్లాడారు.తెలంగాణ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం చే గుర్తింపు పొందిన తమ డిమాండ్లను ప్రధాన మంత్రి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లు పరిష్కరించాలని కోరారు..సీనియర్ సిటీజేన్స్ కోసం ప్రత్యేక సంక్షేమ శాఖ కేంద్రంలో, రాష్ట్రంలో ఏర్పాటు చేయాలన్నారు.వృద్ధుల సమావేశ భవనం కోసం హైదరాబాద్ లో2 ఎకరాల ప్రభుత్వ భూమి కేటాయించి,భవన నిర్మాణం కోసం రూ.10 కోట్ల నిధులు కేటాయించాలని ,ఆర్టీసీ బస్సుల్లో వృద్ధులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని,అన్నీ ప్రభుత్వ ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఉచిత వైద్యసేవలు అందించాలన్నారు.అన్ని మున్సిపాలిటీల్లో వృద్ధుల కోసం వృద్ధాశ్రమాలు, సమీకృత డే కేర్ సెంటర్లు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పంపిన పోస్టు కార్డుల్లో కోరారు.పెన్షనర్ల కు ఆదాయపు పన్ను రద్దు చేయాలని,రైల్వే ఛార్జీల్లో సీనియర్ సిటీజేన్స్ కు ఆపివేసిన రాయితీలు పునరుద్ధరించాలని, తల్లిదండ్రుల,వృద్ధుల పోషణ సంక్షేమ చట్టము 2007 లో ప్రతిపాదించిన సవరణ బిల్లు 2019 ని కేంద్రం పార్లమెంట్ లో పెట్టి ఆమోదింప జేయాలని ప్రధాన మంత్రి మోదీని పోస్టు కార్డుల్లో కోరారు.ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు,ఉపాధ్యక్షులు బొల్లం విజయ్, పి.హన్మంత రెడ్డి,ఎం.డి.యాకూబ్,జగిత్యాల పట్టణ అధ్యక్షుడు పి.సతీష్ రాజ్,కార్యదర్శి మానాల కిషన్,నాయకులు సింగం గంగాధర్,ఎం డి.ఇక్బాల్,సయ్యద్ యూసుఫ్,భీమయ్య,నారాయణ,దేవేందర్ రావు, ఇంద్రయ్య, కరుణ,విజయ లక్ష్మి,జిల్లా,డివిజన్ల, మండలాల ,గ్రామాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# పచ్చిశనగలు తింటే ఏ జబ్బురాదు...?



పచ్చి శనగలు గురించి అందరికి తెలిసిందే. వీటిని టైం పాస్ కి ఒక్కటి తింటే ఇంకా అలాగే తినాలనిపిస్తుంది. పైగా ఇవి ఆరోగ్యానికి చాలా మంచివి. మంచి స్నాక్స్ లా వీటిని తినొచ్చు.వీటిలో కొలెస్ట్రాల్ చాలా తక్కువగా ఉంటుంది. ఇవి గుండెకు చాలా మేలు చేస్తాయి. పచ్చి శనగలలోని యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్ కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.పచ్చి శనగల్లో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుతుంది. కాబట్టి డయాబెటిక్ పేషెంట్లు పచ్చి బఠాణీలను నిర్భయంగా తినవచ్చు. షుగర్ లెవెల్స్ పెరుగుతాయన్న భయం ఉండదు.పచ్చి శనగలు తక్షణ శక్తినిచ్చే పోషకాహారం. పచ్చి శనగలు తినడం వల్ల రోజంతా ఎనర్జిటిక్‌గా ఉండవచ్చు. ఇది కడుపు నిండిన భావన కలిగిస్తుంది. పని చేయడానికి తక్షణ శక్తిని ఇస్తుంది. పచ్చి శనగల్లో డైటరీ ఫైబర్ ఉంటుంది. ఇది జీర్ణక్రియ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది. జీర్ణ సమస్యలతో బాధపడుతుంటే, ఖచ్చితంగా నానబెట్టిన పచ్చి శనగలు తినాల్సిందే. అంతేకాకుండా, పచ్చి శనగలు బరువును నియంత్రించడంలో కూడా సహాయపడతాయి.ప్రోటీన్ ఉండే వెజిటబుల్స్‌లో శనగలు ముఖ్యమైనవి. పచ్చి శనగల్లోని ప్రొటీన్ కండరాల నిర్మాణానికి, శరీర విధులకు, రక్త ప్రసరణలో సహాయపడుతుంది. పచ్చి శనగల్లో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు, మినరల్స్ పుష్కలంగా ఉంటాయి. ఈ ఆహారం శరీరంలో రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తుంది. పచ్చి శనగలు క్రమం తప్పకుండా తినడం వల్ల జ్వరం, జలుబు వంటివి దరిచేరవు.నాన బెట్టిన పచ్చి శనగలను పోషకాహార పవర్‌హౌస్ అని అంటారు. పచ్చి శనగలను నీటిలో నానబెట్టి తినడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. శరీరానికి ఇలా చాలా రకాల ప్రయోజనాలు లభిస్తాయంటున్నారు ఆరోగ్య నిపుణులు. కాబట్టి ఖచ్చితంగా ఇలా నాన బెట్టిన పచ్చి శనగలని ఖచ్చితంగా తినండి. ఎల్లప్పుడూ ఎలాంటి రోగాలు రాకుండా సంపూర్ణ ఆరోగ్యంగా ఉండండి.

# ఈ నూనెతో హెయిర్ డైకి బైబై

ఈ మద్యకాలంలో చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరికి గ్రేహైర్ అనేది మరీ కామన్ అయిపోయింది. దీనికి కారణం పోషకాహార లోపం ఒకటైతే,మరొకటి జన్యుపరమైన లోపం.అంతేకాక ఇప్పుడున్న పొల్యూషన్ వల్ల కూడా తొందరగా గ్రేహేయర్ రావడానికి దోహదపడుతూ ఉన్నాయి.ఇలా గ్రైహెయర్ తో బాధపడేవారు అలాగే బయటకు వెళ్లలేక రకరకాల కెమికల్ తో తయారు చేసిన డైలు వాడి,జుట్టు ఆరోగ్యాన్ని దెబ్బ తీసుకోవడమే కాకుండా,శరీర ఆరోగ్యానికి కూడా దెబ్బతీసుకుంటూ ఉన్నారు.ఇలాంటి వారి కోసం మనకి న్యాచురల్ గా దొరికే కొన్ని వస్తువులతో తయారు చేసుకునే ఆయిల్ చాలా బాగా ఉపయోగపడతాయని చర్మ నిపుణులు కూడా చెబుతున్నారు.అవేంటో తెలుసుకుందాం పదండి. దీనికోసం ముందుగా గుంటగలగరాకును తీసుకొని బాగా కడిగి ఎండబెట్టుకోవాలి.తరువాత ఈ గుంటగలగరాకుని బాగా పొడిలాగ తయారు చేసుకొని పక్కన పెట్టుకోవాలి.ఇప్పుడు ఒక బాండీలో 100 ఎంఎల్ కొబ్బరి నూనె తీసుకొని,అందులో రెండు టేబుల్ స్పూన్ల సోంపు వేసి బాగా వేడి చేయాలి.ఇది వేడిగా మారుతున్నప్పుడే గుంటగలగరాకు పొడిని వేసి బాగా మరగనివ్వాలి.ఇది బాగా మరిగిన తర్వాత దించి,చల్లారిన తర్వాత ఒక గాజు సీసాలో స్టోర్ చేసి పెట్టుకుంటే సరిపోతుంది. దీనిని వారంలో రెండు నుంచి మూడుసార్లు తలకు అప్లై చేసి,గంట నుంచి రెండు గంటల సేపు అలానే ఉంచి, కుంకుడుకాయలతో తలస్నానం చేసుకోవాలి.ఇలా చేయడం వల్ల క్రమంగా ఎలాంటి కెమికల్ ప్రొడక్ట్స్ లేకుండా జుట్టుని నెలలోపు నల్లగా మార్చుకోవచ్చు. అంతేకాక కెమికల్ ప్రొడక్ట్స్ వాడడం వల్ల తొందర తొందరగా గ్రే హెయర్ ఏర్పడుతుంది.మరియు ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా ఎక్కువ రోజులపాటు జుట్టు నల్లగా ఉంటుంది.తెల్ల జుట్టును నల్లగా చేసేందుకు కీలక పాత్ర పోషిస్తుందని ఆరోగ్య నిపుణులు అంటున్నారు.ఇందులో వాడిన సోంపు నూనెలో యాంటీఆక్సిడెంట్లు, ఫైటోన్యూట్రియెంట్లు అధిక పరిమాణంలో లభిస్తాయి.మీరు కూడా ఈ సమస్యతో బాధపడుతూ ఉన్నట్లయితే వెంటనే ఈ చిట్కాను పాటించి కెమికల్ డైకి బాయ్ చెప్పేయండి. వీటితోపాటు పిల్లలకు పోషకాహార లోపాలు ఏమన్నా ఉన్నాయేమో చెక్ చేసుకుని,వారికి సరైన ఆహారాన్ని అందించడం కూడా మన బాధ్యత.

# పెండింగ్ కేసులను సత్వరం పరిష్కరించాలి

### - రోడ్డు ప్రమాదాల నివరణపై అన్ని స్థాయిల అధికారులు మరింత దృష్టి సారించాలి

### - పెట్రోలింగ్ వ్యవస్థను మరింత పటిష్ట పరచాలి

### - జిల్లా ఎస్పీ అశోక్ కుమార్




**జగిత్యాల ప్రతినిధి (మన వెలుగు) జనవరి 29 :** సమస్యలను క్షేత్ర స్థాయిలో గుర్తించి ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించే విధంగా పోలీస్ అధికారులు, సిబ్బంది కృషి చేయాలని జిల్లా ఎస్పీ సూచించారు. బుధవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నెలవారి క్రైమ్ మీటింగ్ సమావేశాన్ని నిర్వహించారు. గత నెలలో జరిగిన నేరాలపై చర్చించి పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్ కేసుల విషయంలో నిరంతర పర్యవేక్షణ ఉంటుందని, కొత్త కేసులతో పాటు చాలా కాలంగా పెండింగ్ కేసులను ఎప్పటికప్పుడు సమీక్షించడం ద్వారా కేసుల సంఖ్య తగ్గించే దిశగా అన్ని స్థాయిల అధికారులు పని చేయాలన్నారు. పెండింగ్ కేసుల పరిష్కారానికి చొరవ చూపించి వాటి సంఖ్యను తగించేలా కృషి చేయాలని అన్నారు. నేర నియంత్రణలో బాగంగా సొసైటీ పర్ పబ్లిక్ సేఫ్టీ లో బాగంగా ప్రతి పట్టణంలోని కాలనీల్లో,గ్రామాలలో, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేల ప్రజలకు, వ్యాపారులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రమాదాల నివారణ కొరకు రోడ్డు భద్రతపై అవగాహన సమావేశాలు నిర్వహించాలని అన్నారు.దొంగతనాలు జరగకుండా రాత్రి పూట గస్తి బీట్‌లు, పెట్రోలింగ్ నిర్వహించాలని 100 కాల్ కి వెంటనే స్పందించి ఆపదలో ఉన్న వారికి తక్షణ సహాయం అందజేయలాని అన్నారు.విది నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అదికారులకు, సిబ్బందికి ప్రశంశ ప్రోత్సాహకాలు విధినిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులను మరియు సిబ్బందిని జిల్లా ఎస్పీ గారు ప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సమావేశంలో డిఎస్పి లు రఘు చంధర్, రాముల, రంగా రెడ్డి, మరియు డిసిఆర్బీ,ఎస్బి,సిసిఎస్, ఐటి కోర్ ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్,ఆరిఫ్అలీఖాన్,రఫీక్ ఖాన్, రిజర్వ్ ఇనస్పెక్టర్ లు కిరణ్ కుమార్ ,వేణు మరియు సి.ఐ లు వేణుగోపా ల్,రామ్ నరసింహారెడ్డి,రవి,నిరంజన్ రెడ్డి, కృష్ణ రెడ్డి, సురేష్ ,మరియు ఎస్.ఐ లు,డిసిఆర్బీ, ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.



# తాటి ముంజలు తినడం వల్ల ఇన్ని ఉపయోగాలా..?

సమ్మర్ సీజన్ ఈసారి కాస్త ముందుగానే వచ్చేలా కనిపిస్తోంది.సూర్యుడు వేడి దాటికి తట్టుకునేందుకు ప్రజలు సైతం ఆరోగ్య పరంగా ఎన్నో జాగ్రత్తలు తీసుకోవాలి.. ఈ సీజన్లో దొరికేటువంటి పండ్లు ఎక్కువగా తినడం వల్ల శరీరం డిహైడ్రేట్ కాకుండా ఉంటుంది.. ముఖ్యంగా పుచ్చకాయ, కర్బుజా కాయలు వంటి తినడం వల్ల నీటి శాతం ఎక్కువగా లభించడమే కాకుండా ప్రోటీన్లు కూడా ఎక్కువగా ఉంటాయి. వీటన్నిటి కంటే మానవ శరీరానికి మేలు చేసేటువంటి తాటి ముంజలు తినడం చాలా మంచిదట. గ్రామాలలో ఎక్కువగా తాటి ముంజలు దొరుకుతూ ఉంటాయి సిటీలలో కాస్త రేటు ఎక్కువ పెట్టి మరి కొంటూ ఉంటారు.. తాటి ముంజలలో విటమిన్లు పుష్కలంగా లభిస్తాయి. ముఖ్యంగా ఇందులో ా విటమిన్ పుష్కలంగా లభిస్తుంది.. అలాగే జింక్, విటమిన్- దీ,జ, ఐరన్ ఫాస్ఫరస్ పొటాషియం అంటివి కూడా పుష్కలంగా లభిస్తాయి. మన శరీరంలో నుండి వ్యర్థాలను సైతం బయటికి పంపించడానికి ఈ తాటి ముంజలు చాలా సహాయపడతాయి. అలాగే మలబద్ధక సమస్యను కూడా తగ్గిస్తాయి. వీటితో పాటు జీర్ణక్రియ శక్తి కూడా పెంచేలా సహాయపడతాయి. శరీరాన్ని సైతం చల్లపరిచే గుణం ఈ తాటి ముంజలలో పుష్కలంగా లభిస్తుంది.మొటిమలు తగ్గించడం ఎసిడిటీ సమస్యలను నిర్మూలించడం వంటి వాటిలో కూడా తాటి ముంజలు ఉపయోగపడతాయి.ముఖ్యంగా ప్రెగ్నెంట్ సమయంలో మహిళలు వీటిని తింటే మంచి బలాన్ని కూడా అంది స్తాయి. తాటి ముంజలకు ఉండే పొట్టును తీసి తినడం కంటే పొట్టుతో సహా తినడం వల్ల ఎన్నో ఉపయోగాలు ఉంటాయని నిపుణులు సైతం తెలుపుతున్నారు. అధిక బరువుతో ఇబ్బంది పడుతున్న వారికి తాటి ముంజలు తినడం వల్ల అధిక బరువు నుంచి నెమ్మదిగా తగ్గుతారు. కొబ్బరి బొండం లో ఉండేటు వంటి పోషకాలు తాటి ముంజలలో కాస్త ఎక్కువగానే లభిస్తాయి. మరి ఈ వేసవికాలంలో వీటిని తినడం మర్చిపోకండి.



# నాజూగ్గా అవ్వాలంటే..!

జీల కర్రతో మనం చాలా రకాల వ్యాధులకు, ఇన్ ఫెక్షన్లకు చెక్ పెట్టవచ్చు. జీల కర్రతో రోగ నిరోధక శక్తిని పెంచుకోవడమే కాకుండా ఇంకా బరువును కూడా ఈజీగా కంట్రోల్ లో ఉంచుకోవచ్చు. ప్రస్తుతం ఆహార శైలి వలన అనేక జీర్ణ సమస్యలను ఎదుర్కొనాల్సి వస్తుంది. ముఖ్యంగా అధిక బరువు కారణంగా చాలా సమస్యలు పెరుగుతాయి. అలాగే రక్త పోటు, డయాబెటీస్, కాలేయ సమస్యలు, శ్వాస తదితర ఎన్నో సమస్యలను ఎదురవుతాయి. కాబట్టి బరువును ఎప్పుడూ కూడా కంట్రోల్ లో ఉంచుకోవాలి. అధిక బరువును కంట్రోల్ లో ఉంచుకోవడానికి జీల కర్ర అద్భుతంగా పని చేస్తుంది. అందుకే బరువు తగ్గాలనుకునే వారు ఈ జీరా వాటర్ ను తాగితే సులభంగా వెయిల్ లాస్ అవ్వొచ్చు. మరి ఈ జీరా వాటర్ ని ఎలా తయారు చేసుకోవాలో ఇప్పుడు మనం తెలుసుకుందాం. మన ఇంట్లో ఉండే కొన్ని రకాల పదార్థాలతో ఈ సమస్యకు చెక్ పెట్టవచ్చు. ముందుగా మీరు ఒక మిక్సీ జార్ తీసుకుని అందులో ఒక టేబుల్ స్పూన్ జీల కర్ర వేసి మెత్తని పొడిలా చేసుకోవాలి.ఆ తర్వాత ఈ పొడిని ఒక పాత్రలోకి తీసుకోవాలి. ఇందులో నీళ్లు ఇంకా అల్లం తురుము వేసి బాగా మరిగించుకోవాలి. ఇలా ఈ నీటిని ఐదు నిమిషాల పాటు మరిగించుకుని, స్టవ్ ని ఆఫ్ చేసుకోవాలి. తరువాత దీన్ని ఒక గ్లాస్ లోకి వడకట్టుకోవాలి.ఇక ఇది గోరు వెచ్చగా ఉన్నప్పుడు నిమ్మ రసం కలుపు కోవాలి.

# ప్రమాద సమయంలో ప్రాణాలు కాపాడటంలో సీపీఆర్, ఫాస్ట్ ఎడ్ కీలకం

### - జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్

### - ప్రమాదం జరిగిన వ్యక్తికి వెంటనే ప్రథమ చికిత్స అందించడం సామాజిక బాధ్యతగా తీసుకోవాలి

### - జిల్లా ఎస్పి అశోక్ కుమార్

### - రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా ఫస్ట్ రెస్పాండర్స్ కు సీపీఆర్, ఫాస్ట్ ఎడ్ శిక్షణ,ఫాస్ట్ ఎడ్ కిట్స్ పంపిణి




**జగిత్యాల ప్రతినిధి (మన వెలుగు) జనవరి 29 :** జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత మాసోత్సవాల లో భాగంగా బుధవారం జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయంలో జరిగిన కార్యక్రమ%శీ%లో రహదారులకు అనుకోని ఉన్న దుకాణాలు,హొటల్‌లు,పంక్చర్ షాప్,పెట్రోల్ పంపులు నడిపే ఫస్ట్ రెస్పాండర్స్ కు సీపీఆర్, ఫాస్ట్ ఎడ్ శిక్షణ,ఫాస్ట్ ఎడ్ కిట్స్ పంపిణి చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్.... ప్రమాద సమయంలో ప్రాణాలు కాపాడటంలో సీపీఆర్, ఫాస్ట్ ఎడ్ చాలా కీలకమని కీలకం అన్నారు. ప్రతి ఒక్కరూ ఈ శిక్షణ కార్యక్రమంలో నేర్చుకున్న అంశాలను ప్రమాదాలు జరిగిన సందర్భాల్లో ఉపయోగించి ప్రాణాలు కాపాడే విధంగా ఉండాలని సూచించారు. ప్రమాధాలు జరిగిన సందర్భాల్లో మొదటగా స్పందిచేది ఆ పరిసరాల్లో ఉన్న వివిధ షాప్ లలో ఉన్న వారికి సీపీఆర్, ఫాస్ట్ ఎడ్ గురించి అవగాహన ఉంటే చాలా వరకు ప్రాణాలు కాపడవచ్చు అనే ఉద్దేశ్యంతో పోలీస్ శాఖ వారు ఈ శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడు తూ.. .ప్రస్తుత రోజుల్లో ప్రమాధాలు జరిగిన సందర్భాల్లో ప్రథమ చికిత్స సమయానికి అందక చాలా మంది మరణిస్తున్నరని,ఏదైనా ప్రమాదం సంభవించినప్పుడు గోల్డెన్ అవర్ ఉంటుంది అని ఆ గోల్డెన్ అవర్(గంట) సమయంలో సాధ్యమైనంత వరకు కష్టపడి ఆ వ్యక్తిని బతికించవచ్చని తెలిపారు.ప్రమాదాలు జరిగినప్పుడు క్షతగాత్రులకు ప్రథమ చికిత్స అందిం చడం,హాస్పిటల్ కి తరలించి వారి ప్రాణాలు కాపాడడం ముఖ్యమని తెలిపారు.సోషల్ మీడియాలో చూసి ప్రమాధాలు జరిగినప్పుడు సీపీఆర్, ప్రథమ చికిత్స చేస్తున్నారని దానివలన ఎక్కువ ప్రమాధాలు జరిగే అవకాశం ఉంటాదాని దానికోసం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో ప్రధాన రహదారులకు అనుకోని ఉన్న దుకాణాలు,హొటల్‌లు,పంక్చర్ షాప్,పెట్రోల్ పంపులు నడిపే వారికి సీపీఆర్, ఫాస్ట్ ఎడ్ శిక్షణ ఇస్తున్నామని అంతే కాకుండా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో సీపీఆర్, ఫాస్ట్ ఎడ్ శిక్షణ ఇవ్వడం జరుగుతుదని ఎస్పీ తెలిపారు. రోడ్డు ప్రమాధాలు జరిగిన సమయాల్లో, స్పృహ తప్పి పడిపోయిన సందర్భంగా ల్లో , ఎండ దెబ్బ తగిలిన సందగర్భాల్లో,పాము కాటుకు గురైన సందర్భాలో, గుండె పోటు వచ్చిన సందర్భాలో ఎలాంటి ప్రథమ చికిత్సలు అందించాలనే అంశాలపిఎ వైద్య నిపుణులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు.ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ శ్రీనివాస్, ఐఎమ్ఎ సెక్రటరీ డాక్టర్ శ్రీనివాస్, మరియు, వైద్య కళాశాల ప్రొఫెసర్లు, ఇన్స్పెక్టర్లు రఫీక్ ఖాన్, ఎస్.ఐలు ఫస్ట్ రెస్పాండర్స్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# రొట్టెలు హెల్త్‌కి మేలు చేస్తాయి...?

ఇప్పుడు మనం తింటున్న ఆహారం, గాలి, నీళ్లు, వాతావరణం అన్ని కలుషితం కావడం వల్ల,ప్రతి ఒక్కరికి ఆరోగ్యం పైన్న శ్రద్ధ బాగా పెరిగిపోయింది.అయితే రోజు మనం మంచి ఆరోగ్య కరమైన ఆహారం తీసుకున్నా,తాజా కూరగాయలు తింటున్నా కూడా,ఎదో ఒక అనారోగ్యం బారిన పడుతున్నాము,అయితే మనం తినే ఆహారంలో ఎక్కువగా రైస్ తినడం అంత మంచిది కాదు అని కొంతమంది నిపుణులు చెప్తున్నారు.రోజుకు ఒకసారి మాత్రమే రైస్ తినాలని అది కూడా మధ్యాహ్నం భోజనము మాత్రమే తీసుకోవాలి అని ఉదయం సాయంత్రం మాత్రం చిరు ధాన్యాలు లేదా సిరి ధాన్యాలతో చేసిన ఆహారం ఆరోగ్యానికి ఎంతో మేలు అని చెప్తున్నారు.అయితే ఉదయం బ్రేక్ పాస్ట్, మధ్యాహ్నం భోజనం,మరి రాత్రి పూట సంగతేంటి.కొంత మంది రాత్రి పూట కూడా రైస్ తింటే,మరి కొంతమందికి చపాతీలు తినే అలవాటు ఉంటుంది. అయితే డైలీ నైట్ చపాతీలు కన్నా రొట్టెలు తినడం ఆరోగ్యానికి ఏంతో మేలు అని కొంతమంది నిపుణులు చెప్తున్నారు.కానీ రొట్టెలు చేసుకోవడం కొంతమందికి రాక ఈ చెపాతీలతో సరిపెట్టుకుంటున్నారు. మరి మనం తీసుకునే చపాతీలు ఇంకొంచెం హెల్తీ గా ప్రిపేర్ చేసుకుని తినొచ్చు అని చెప్తున్నారు.మరి అది ఎలాగో చూద్దాం. ముందుగా జొన్నలు కేజీ, సజ్జలు కేజీ, హాఫ్ కేజీ రాగులు,హాఫ్ కేజీ రాజ్మా, హాఫ్ కేజీ సొయా బీన్స్, హాఫ్ కేజీ మిల్లెట్స్, మొత్తం నాలుగు కేజీ లు తీసుకొని,నాలుగు కేజీ లో సగం అంటే రెండు కేజీ లు గోధుమలని కూడా కలిపి వీటిని మెత్తగా పిండిలా మర పట్టించుకుని ఈ పిండి జల్లిడా పట్టుకొని రెడీ చేసుకొని ఒక కంటైనర్ లో స్టోర్ చేసుకోవాలి.ఇలా రెడీ చేసుకున్న పిండి చాలా రోజులు వస్తుంది.మనం ప్రతిరోజు రాత్రి గోధుమ రొట్టెకు బదులు వీటిని చపాతీల్లా చేసుకుని తింటే ఆరోగ్యానికి ఎంతో మేలు.ఇలా చపాతీల్లా కాకుండా ఉదయం పూట జావలాగా,చేసుకుని తాగోచ్చు. అంతే కాదు ఈ పిండితో దోసెలు కూడా వేసుకోవచ్చు.మధ్యాహ్నం రైస్ కి బదులు సంగటి లా కూడా ప్రిపేర్ చేసుకుని తినవచ్చు.ఇలా రకరకాలుగా ఈ పిండిని ఉపయోగించుకోవచ్చు.మరి మీరు కూడా ఇలా హెల్తీ గా ఉండే పిండిని ప్రిపేర్ చేసుకుని తినడం అలవాటు చేసుకోండి.దీనివల్ల ఎలాంటి ఆరోగ్య సమస్యలు దరి చేరవు.

